పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

చౌదర్‌పల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో ఎస్సెస్సీ విద్యార్థులు

బొంరాస్‌పేట, మార్చి 15 : మండలంలోని బొంరాస్‌పేట, చౌదర్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జరిగిన సమావేశంలో బొంరాస్‌పేట జీహెచ్‌ఎం హరిలాల్, చౌదర్‌పల్లి హెచ్‌ఎం శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు భయంవీడి పరీక్షలు రాయాలని మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. విద్యార్థులు ఐదేండ్లుగా పాఠశాల, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

కొడంగల్ : మండలంలోని రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శ్యామలమ్మ పది పరీక్షలు రాసే విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామస్తులు చెన్నబస్వరెడ్డి దేశ్‌ముఖ్, ఉపాధ్యాయులు అనంతలక్ష్మి, వెంటేశం, ముత్యప్ప, అశోక్‌కుమార్, గీత, శుక్లాదేవి, నరేందర్, శ్రీవాణి, అంజ్యానాయక్, భ్రమరాంబ, శ్రీనివాస్, శంకర్‌లతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో మహిళా దినోత్సవం

మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఎస్‌వో దేవి, మహిళా ఉద్యోగులు

కులకచర్ల, మార్చి 15 : మండల పరిధిలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో శుక్రవారం మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ఎస్‌వో దేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పలువురు మహిళా ఉద్యోగులు హాజరై కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. సమష్టి కృషితో కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎస్‌వో దేవి అన్నారు. అలాగే విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించేలా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మ్యాజిక్ బస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మర్పల్లిలో జాబ్ మేళా

మర్పల్లిలో జాబ్ మేళాలో పాల్గొన్న యువకులు

మర్పల్లి, మార్చి 15 : మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో జస్టిస్ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నిరుద్యోగ యువతకు స్విగ్గి, ఎక్స్ప్రెస్, హంక్ మూడు కంపెనీల ప్రతినిధులు కంపెనీల వర్క్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకుడు రాజాచంద్ర, జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రాములు పాల్గొన్నారు.

గౌతాపూర్ ఎక్స్‌రోడ్డు (కరణ్‌కోట రోడ్డు) దుస్థితి

బీటీ.. మాటేమిటి

■ అధ్వానంగా కరణ్‌కోట రోడ్డు ■ ఇబ్బందుల్లో వాహనదారులు ■ పట్టించుకోని పాలకులు, అధికారులు

తాండూరు రూరల్, మార్చి 15 : మండల పరిధిలోని కరణ్‌కోటకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. గౌతాపూర్ ఎక్స్‌రోడ్డు మార్గంలో కరణ్‌కోట గ్రామానికి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బీటీ రోడ్డు నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గౌతాపూర్ నుంచి కిలో మీటర్ రోడ్డు అధ్వానంగా మారింది. ద్విచక్రవాహనదారులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో బీటీ రోడ్డుగా ఉండేది. ప్రస్తుతం మట్టి రోడ్డుగా మారింది. ఏడాది కాలంగా రోడ్డు వేయాలంటూ ప్రజలు, ప్రయాణికులు పాలకులకు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవడంలేదు. ఈ విషయమై మండల సర్వసభ్య సమావేశంలో కరణ్‌కోట ఎంపీటీసీ రాజ్‌కుమార్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. అయినా ఇప్పటివరకు అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

టైలరింగ్‌పై మహిళలకు శిక్షణ

మహిళా టైలర్లకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం శోభ

కులకచర్ల, మార్చి 15 : మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో శుక్రవారం మహిళలకు టైలరింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన కులకచర్ల ఏపీఎం శోభ మాట్లాడుతూ.. గ్రామాల్లో చదువుతున్న విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టేందుకు మహిళలకు అవకాశం ఉందన్నారు. దుస్తులను కుట్టే విధానంపై అవగాహన కల్పించామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ప్రభుత్వమే ఏక రూపదుస్తులు కుట్టేందుకు బట్టతో పాటు సామగ్రిని అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళా టైలర్లు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన ఒంటిపూట బడులు

పెద్దేముల్, మార్చి 15 : మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో శుక్రవారం నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమయ్యాయి. మండల పరిధిలో మొత్తం 61 పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 45 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక మాడల్ స్కూల్ ఉంది. శుక్రవారం నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కావడంతో అన్ని గ్రామాల్లో విద్యార్థులు ఉదయం 8 గంటల వరకు పాఠశాలలకు చేరుకోగా మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు కొనసాగాయి.

అడికిచెర్ల ప్రాథమిక పాఠశాల (ఫైల్)

ఫిజికల్ డైరెక్టర్‌కు సన్మానం

పాపిరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట, మార్చి 15 : బొంరాస్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో గత కొన్నేండ్లుగా పని చేస్తూ పదవీ విరమణ చేయబోతున్న పాపిరెడ్డిని శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. జీహెచ్‌ఎం హరిలాల్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చంద్రశేఖర్, అనిల్‌కుమార్, గోపాల్, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, పార్టీ నాయకుడు వీరేశం తదితరులు పాపిరెడ్డిని పూల మాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాపిరెడ్డి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దిన చర్యలను కొనియాడారు.

వైభవంగా మైసమ్మ జాతర



ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌ను సన్మానించిన తండా వాసులు

కొడంగల్, మార్చి 15: మండలంలోని పోచమ్మతండా పరిధిలోని మైసమ్మతండాలో వెలిసిన మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలను గిరిజనులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీని తండావాసులు సన్మానించారు. అలాగే ఎంపీపీ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్, బాల్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్‌తో పాటు మురారి వశిష్ట పాల్గొన్నారు.

ఇప్పాయిపల్లిలో..

కులకచర్ల : మండల పరిధిలోని ఇప్పాయిపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లమ్మతల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలతో డప్పులు, వాయిద్యాలతో పోతురాజుల వేషధారణతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. భక్తులు ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మారఘుగౌడ్, మాజీ సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి, గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ రాములుగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహులుగౌడ్, యాదయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, రాములుగౌడ్, గ్రామ యువజన సంఘాల సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇప్పాయిపల్లిలో ఎల్లమ్మ తల్లికి బోనాలను తీసుకెళ్తున్న గ్రామస్తులు

ఆలంపల్లి రోడ్డులో చలివేంద్రం ఏర్పాటు

వికారాబాద్, మార్చి 15 : వికారాబాద్ మున్సిపల్ పరిధి లోని ఆలంపల్లి రోడ్డులో వేసవిలో ప్రజలకు చల్లని నీరు అందించి వారి దాహార్తి తీర్చాలనే ఉద్దేశంతో సందీప్ మెడికల్ ఆధ్వర్యంలో శివాని చలి వేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, నిర్వాహకులు సందీప్, ప్రవీణ్, విజయ్, నరేందర్ ఉన్నారు.

చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి

పీరంపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న గ్రామ నాయకులు

కులకచర్ల, మార్చి 15 : మండల పరిధిలోని పీరంపల్లిలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను పలువురు నాయకులు ప్రారంభించారు. శివాలయానికి రోడ్డు సరిగా లేకపోవడంతో ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు కావడంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేశ్, చిన్న అనంతయ్య, నక్క నర్సింహులు, బక్కని రాములు, గొల్ల రామకృష్ణ, సైదుపల్లి వెంకటయ్య, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చాకలి మొగులయ్య, చంద్రయ్య, ఆనంద్, భీమయ్య, శ్రీశైలం, మొగులయ్య పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

వికారాబాద్, మార్చి 15 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు సరైనది కాదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంచన్ పల్లి సురేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులపై బీజేపీ ఈడీని అడ్డుపెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకురాలిపై ఇలాంటి చర్యలు సరికావని తెలిపారు. కవితను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఎన్నెపల్లిలో ఉచిత వైద్యశిబిరం

మహిళలకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న డాక్టర్ రాజశేఖర్

వికారాబాద్, మార్చి 15 : మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లిలో మా శారద ఆస్పత్రిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. అన్ని రకాల జ్వరాలు, బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్స్, శరీరంపై గడ్డలు, కణతులు, ఫైల్స్, హెర్నియా, ఫిస్టులా, తదితర రోగాలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశామన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిక్షయ పోషన్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన సూచనల మేరకు పలువురు రోగులకు న్యూట్రిషన్ కిట్స్ అందజేశామన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కోటమర్పల్లిలో బ్రిడ్జి పనులు ప్రారంభం

కోటమర్పల్లిలో బ్రిడ్జి పనులను ప్రారంభిస్తున్న నాయకులు

మర్పల్లి, మార్చి 15 : మండలంలోని కోటమర్పల్లి–చిట్టెంపల్లి వాగుపై బ్రిడ్జి పనులు శుక్రవారం ప్రారంభించినట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాచయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నుంచి కోట్‌మర్పల్లి నుంచి చిటెపల్లి వెళ్లే రోడ్డు వాగుపై బ్రిడ్జి లేక రాక పోకలకు ప్రజలు ఇబ్బందులు పడేవారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.73 లక్షలు మంజూరు చేసి శిలాఫలకం వేశారని, ఆ పనులను శుక్రవారం ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహులు, మాజీ వార్డు సభ్యులు జైహింద్ రెడ్డి, రమేశ్ గౌడ్, కృష్ణయ్య, రాములు, రవి, నర్సింహులు గౌడ్, ఏసయ్య, మధు, కిష్టయ్య, పాండు, రాజు, అంతయ్య, సంగయ్య తదితరులు పాల్గొన్నారు..

శ్రీశైలానికి 800 మంది భక్తుల పాదయాత్ర

కొడంగల్, మార్చి 15: హీరేమఠ్ ధనాసిరి మఠాధిపతులు శ్రీవీరేశ్వర్ శివాచార్యుల ఆధ్వర్యంలో సంగారెడ్డి, నారాయణఖేడ్, మొగంపల్లి తదితర పరిసర గ్రామాలకు చెందిన 800 మందికి పైగా భక్తులు పాదయాత్రగా తరలి వెళ్లారు. శుక్రవారం స్థానిక మహాదేవుని ఆలయంలో బసచేయగా మఠాధిపతులకు స్థానిక భక్తులు పాదపూజలు నిర్వహించి దర్శించుకున్నారు. గత 29 ఏండ్లుగా ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినం అనంతరం శ్రీశైలానికి పాదయాత్ర వెళ్తున్నామని, 15 రోజుల ప్రయాణం తర్వాత శ్రీశైలానికి చేరుకోనున్నట్లు మఠాధిపతులు తెలిపారు. ప్రతి రోజు 30 నుంచి 40కిలోమీటర్ల దూరం నడక సాగించి రాత్రిల్లో బస చేస్తూ యాత్రను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

విద్యార్థులకు రక్త పరీక్షలు చేస్తున్న డాక్టర్ భాస్కర్

తాండూరు రూరల్, మార్చి 15 : మండల పరిధిలోని ఐనెల్లి గ్రామ సమీపంలోని మాడల్ స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. 9, 10వ తరగతి విద్యార్థులకు హిమోగ్లోబిన్ శాతాన్ని పరీక్షించారు. రక్తహీనత ఉన్న వారికి డాక్టర్ భాస్కర్ తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హాల్ టికెట్ల పంపిణీ

మాడల్ స్కూల్‌లో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రకాశ్‌గౌడ్ హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ నెల 18నుంచి పరీక్షలు జరుగనున్నాయి.

నామమాత్రపు కార్పొరేషన్‌లతో ఒరిగేదేమీ లేదు

పరిగి, మార్చి 15 : జనాభా ప్రాతిపదికన చట్టసభలు, బడ్జెట్ కేటాయింపుల్లో భాగస్వామ్యం లేకుండా కార్పొరేషన్లతో బీసీలకు న్యాయం జరగదని టీజేఏసీ వికారాబాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపుల్లో వాటా, చట్టసభలు, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించకుండా నామమాత్రపు కార్పొరేషన్ల ఏర్పాటుతో ఒరిగేదేమీ లేదన్నారు. 54శాతం పైగా ఉన్న బీసీలు 27శాతం రిజర్వేషన్లు పొందుతూ హక్కులను కోల్పోతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా బీసీలకు చట్టసభలు, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమల్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ధారూరు, మార్చి 15 : విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన మద్దులపల్లి ప్రేమ్‌కుమార్ (34) శుక్రవారం ఉదయం వరి పంటకు నీళ్లు పార పెట్టే క్రమంలో వాగులోకి దిగి కరెంట్ మోటర్‌ను సరి చేస్తుండగా విద్యుత్ షాక్ రావడంతో కింద పడిపోయాడు. గమనించిన చుట్టుపక్కల రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి క్షతగాత్రుడిని వికారాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

కంటైనర్ బైక్ ఢీకొనడంతో..

పరిగి టౌన్ : కంటైనర్ ఢీకొని బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని సయ్యద్‌మల్కాపూర్ సమీపంలో శుక్రవారం జరిగింది. ఎస్సై సంతోశ్‌కుమార్ తెలిపిన వివరాలు.. వికారాబాద్ జిల్లా పరిధిలోని మద్దుల్‌చిట్టేంపల్లికి చెందిన ధన్నారం శ్రీనివాస్ (40) స్వగ్రామం నుంచి దోమ మండల పరిధిలోని బాసుపల్లిలో పెండ్లి చూపుల కార్యక్రమానికి హాజరు కావడానికి వెళ్తున్నాడు. అప్పటికే బాసుపల్లికి చేరుకున్న శ్రీనివాస్ బంధువులు మేమే తిరిగి వస్తున్నాం నీవు పరిగి వెళ్లమని చెప్పడంతో రాఘవపూర్ గ్రామ స్టేజీ నుండి తిరిగి పరిగి వైపు తమ బైక్‌పై వెళ్తుండగా అతి వేగంగా వచ్చిన కంటైనర్ బలంగా ఢీకొనడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

కట్టెల డీసీఎం పట్టివేత కేసు నమోదు

బొంరాస్‌పేట, మార్చి 15 : కట్టెలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎంను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. మండలంలోని మేడిచెట్టుతండా శివారులో శుక్రవారం రాత్రి ఎలాంటి అనుమతి లేకుండా కట్టెలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎంను పట్టుకుని దుద్యాల మండలం హకీంపేట గ్రామానికి చెందిన డ్రైవర్ కొనింటి అంజిలయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు

కులకచర్ల, మార్చి 15 : గుప్తనిధుల కోసం తవ్వకాలు నిర్వహిస్తున్న నిందితులపై కేసు నమోదు చేసినట్లు కులకచర్ల ఎస్సై అన్వేశ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కులకచర్లలోని ఒక ఇంట్లో నుంచి శబ్దం వస్తున్నట్లు పోలీసు సిబ్బంది గుర్తించి అక్కడికి వెళ్లి పరిశీలించారు. గ్రామానికి చెందిన వడ్ల అనంతయ్య ఇంట్లో తాను దగ్గర ఉండి సుదర్శన్‌చారి, రాములుచారి, శివ, కప్పెర శ్రీనివాస్, దేవర కొండ అర్జున్‌లతో కలిసి పసుపు, కుంకుమ, పువ్వులు పెట్టుకొని తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి అంజిలయ్య, లక్ష్మణ్‌లను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ చేపట్టినట్లు తెలిపారు. వారు ఇంట్లో గుప్తనిధుల కోసం తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేయడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం, చందేవల్లి రెవెన్యూ గ్రామం, సర్వే నం. 87/1/2/1/1లో ఎ. 0-14 గుంటల విస్తీర్ణం మరియు **సరిహద్దులు:** ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: సుజన్ రెడ్డి భూమి, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్, పడమర: పుల్లగుర్ల మహేపాల్ రెడ్డి భూమి గల వ్యవసాయ భూమిని శ్రీ మహమ్మద్ అబ్దుల్ ఖలీల్, తండ్రి మహమ్మద్ అబ్దుల్ హకీమ్, R/o. హైదరాబాద్ వారి నుండి కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు.
పై సదరు ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి(లు)/బ్యాంక్(లు)/ఆర్థిక సంస్థ(లు)/ట్రస్ట్ ఫండ్స్ లేదా ఏవేని ఇతర ప్రభుత్వ లేదా ఖ్వాసీ ప్రభుత్వ సంస్థలు మొదలగునవి ఏవేని అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, హక్కు, టైటిల్ లేదా ఏదేని ప్రయోజనం కలిగి ఉంటే, వారు ఈ బహిరంగ ప్రకటన ప్రచురణ తేది నుండి (7) రోజులలోగా తమ క్లెయిమ్‌ల గురించి సంబంధిత ఒరిజినల్/ధృవీకృత డాక్యుమెంట్లతో సహా దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. తరువాత నా క్లయింట్ ముందుకు సాగుతారు మరియు అమ్మకం లావాదేవీలు పూర్తి చేస్తారు మరియు పై సదరు కాలవ్యవధి తర్వాత అందిన ఏవేని క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలు వదులుకున్నట్లుగా భావించబడును.
సం/- పెంటం సత్యనారాయణ, అడ్వకేట్
ఆఫీస్: # 304, మూడవ అంతస్తు, సాయి ప్రగతి ప్లాజా, విజయ డయాగ్నొస్టిక్ సెంటర్ ఎదురుగా, నల్లకుంట మెయిన్ రోడ్, హైదరాబాద్-500044, సెల్: 98854 58822
ఇ-మెయిల్: psnadvocate2090@gmail.com
ప్రదేశం: హైదరాబాద్, తేది: 14.03.2024

In The Court of the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District, At: Chevella
O.S.No.549 of 2023
Between:
Pulimamidi Eshwar Goud. ... **Plaintiff**
And
Smt. Pulimamidi Padmamma & Others ... **Defendants**
To,
1. Smt.Pulimamidi Padmamma W/o. Late. P. Bhupal Goud, R/o. H.No. 2-8, Venkatapur Village, Moinabad Mandal, Ranga Reddy District.
2.Smt. Pulimamidi Shivaneela W/o Late. P. Pandu Goud, R/o. H.No.2-8, Venkatapur Village, Moinabad Mandal, Ranga Reddy District.
3.Smt. Kasula Balraj Goud, W/o. Kasula Narasimha Goud, R/o. 1-52/1, Sultanpalle, Shamshabad, Ranga Reddy District.
.... **Defendants.**
Please take notice that pulimamidi Eshwar Goud has filed a **SUIT FOR DECLARATION TO DECLARE THE SALE DEED BEARING DOCUMENT NO. 15 OF 2023, DATED: 02-01-2023 AND SALE DEED BEARING DOCUMENT NO. 2697 OF 2023, DATED: 03-08-2023 AS NULL AND VOID AND NOT BINDING ON THE PLAINTIFF AND CONSEQUENTIAL INJUNCTION** in above suit and that you are arrayed as Defendant Nos. 1,2&3 in the said suit, the said suit is stand posted to 02-04-2023 at 10:30 A.M. for your appearance through personal or through duly appointed advocate before the Hon'ble Court failing which the matter will be proceeded as per Law.
//By the Order of the Court//
Paley's & Singh Advocate and Associates
M/s. P.PRASHANT
B. SANTOSH SINGH, Advocates
Office at # 23-5-920, Near Raghavendra Swamy Temple, Murad Mahal Shah ali Banda, Hyderabad.

CAUTION NOTICE

The general public are hereby informed that my clients1) Sri. Kasula Balraj Goud, S/o. Late.Narsimha Goud, R/o.H.No.1-52, Sulthanpally Village, Shamshabad Mandal, R.R. District, 2) Buyyani Satyanaryana, S/o. Late. Gurulingama Goud, R/o.H.No.7-97, Venkamma Guda, Chegur Village, Kothur Mandal, R.R. District entered into agreement of sale with 1) Pamula Shankarammm @ Pichakunta Shankaramma, W/o. Late.Shankraiah,2) Pamula Yadaiah, S/o.Late. P.Shankaraiah,3) Pamula Ramesh, S/o. Pamula Yadaiah, All are R/o.Maddur Village, Shabad Mandal, R.R.District to purchase the below mentioned schedule property on 10-09-2020. The said agreement of sale is still subsisting.
That as per the clause No.2 of the agreement of sale dated.10-09-2020 the vendors shall execute register sale deed after obtaining ORC from concerned revenue authorities and in the meanwhile the above said vendors trying to alienate the schedule property to the third parties by suppressing the existence of the said agreement of sale with our clients for their wrongful gain.
Hence, the general public are hereby cautioned not to purchase or enter into any sort of agreements or contracts with the said persons in respect of the schedule property or its part thereof. Inspite of this caution notice, if any person or persons doing so, those transactions shall be treated as null and void and not binding against my clients and on the below mentioned schedule property.
SCHEDULE PROPERTY
All that agricultural land in Survey No. 337/E, admeasuring Ac. 3-10 guntas, situated at Maddur Village, Shabad Mandal, Ranga Reddy District and bounded by: **North :** Land of Madam & others, **South :** Land of Jangaiah, **East :** Lands of Vadde Shankariaha, **West :** Land of Kummari Ramulu & others.
Sd/- **P.AMARNATH REDDY**
Advocate
Office at: H.No., Madhura Nagar Colony, Shamshabad Village & Mandal,R.R.District.
Cell:9849317999